చివరి రోజు నామినేషన్ల జోరు

నామినేషన్ పత్రాలు అందజేస్తున్న గ్రాడ్యుయేట్ అభ్యర్థులు నరేందర్ రెడ్డి, రవీందర్ సింగ్.. టీచర్ అభ్యర్థులు యాదగిరి శేఖర్‌రావు, సుహాసిని

ఎన్నికల అధికారికి నామినేషన్ పత్రాలు సమర్పిస్తున్న గ్రాడ్యుయేట్ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ

ర్యాలీలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఫొటో ఓ అభిమాని

కలెక్టరేట్, ఫిబ్రవరి 10 : కరీంనగర్– మెదక్– నిజామాబాద్– ఆదిలాబాద్ పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికల నామినేషన్ల జాతర సోమవారం ముగిసింది. చివరి రోజూ హోరెత్తింది. సోమవారం గ్రాడ్యుయేట్ స్థానానికి 51 మంది, టీచర్ స్థానానికి 8 మంది నామినేషన్లు దాఖలు చేశారు. ప్రధాన పార్టీల అభ్యర్థులు వందలాది మంది అనుచరులతో తరలివచ్చి నామినేషన్ల దాఖలు చేశారు. అయితే రవీందర్ సింగ్ నామినేషన్ ర్యాలీలో ఓ అభిమాని, ఒగ్గు కళాకారులు కేసీఆర్ చిత్రపటంతో ప్రదర్శనలు ఇచ్చారు.

వేంకటేశ్వరుడి శోభాయాత్ర

కమాన్‌చౌరస్తా, ఫిబ్రవరి 10 : జిల్లా కేంద్రంలోని మార్కెట్ రోడ్డు వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మార్క్ ఫెడ్ మైదానం నుంచి స్వామి వారి శోభాయాత్ర వైభవంగా సాగింది. కళారూపాలతో శోభాయాత్ర అట్టహాసంగా సాగింది. ఈవో సుధాకర్, ధర్మకర్తలు శ్రీనివాస్, గంగాధర్, ప్రసాద్, నాయకులు పాల్గొన్నారు.

శోభాయాత్రలో ఊరేగుతున్న స్వామివారు

విద్యార్థులకు టాలెంట్ టెస్టు

సైదాపూర్, ఫిబ్రవరి10: మండలంలోని సోమారం మాడల్ స్కూల్ పదో తరగతి విద్యార్థులకు గంగిశెట్టి మదురమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్ సైన్స్ టాలెంట్ టెస్టును నిర్వహించారు. ప్రతిభ చూపిన 5గురు విద్యార్థులకు ప్రిన్సిపాల్ డాక్టర్ సంపత్‌కుమార్, నిర్వాహకుడు జగదీశ్వర్ బహుమతులు అందజేశారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

PASSPORT LOST

★ I Yelle Sai Sumanth S/o. Janardhan, H.No. 2-77/4, Sairam nagar Road, No. 6, Seetharampur, Kothapally Mandal, Karimnagar Dist. My Pass Port No. U7385331 Lost at Xerox Shop in Seetharampur Chowrastha any one Find Please Call Me : 8328249424
NTK-0000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

ముకాస కార్యవర్గం ఎన్నిక

గంగాధర, ఫ్రిబవరి 10 : మండలంలోని చెర్లపల్లి(ఆర్) గ్రామ మున్నూరుకాపు సంఘం కార్యవర్గాన్ని సోమవారం సంఘం గౌరవాధ్యక్షుడు పుల్కం గంగన్న ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా జవ్వాజీ రమేశ్, ఉపాధ్యక్షుడిగా పుల్కం నర్సయ్య, ప్రధాన కార్యదర్శిగా పూదరి గంగన్న, సహాయ కార్యదర్శిగా వేల్పుల రాములు, కోశాధికారిగా ఎట్టెపు నర్సయ్య, సంయుక్త కార్యదర్శిగా అమిరిశెట్టి మాధన్నను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గాన్ని సంఘం సభ్యులు సన్మానించి అభినందించారు.

ఓటరు జాబితా అభ్యంతరాలు, ఫిర్యాదుల పరిశీలన

కలెక్టరేట్, ఫిబ్రవరి 10 : పంచాయతీ, ప్రాదేశిక ఎన్నికలకు సన్నాహాలు చేస్తున్న నేపథ్యంలో రూపొందిస్తున్న ఓటరు జాబితాలపై వచ్చిన అభ్యంతరాలు, ఫిర్యాదులు పరిశీలిస్తున్నట్లు, అసిస్టెంట్ కలెక్టర్ అజయ్‌యాదవ్ తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై జిల్లా పరిషత్ కార్యాలయంలో సోమవారం పలు రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, పంచాయతీ ఎన్నికలు సక్రమంగా నిర్వహించేందుకు వీలుగా ఓటరు జాబితా పారదర్శకంగా రూపొందిస్తున్నట్లు వెల్లడించారు. ఓటరు జాబితాలో ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా రూపొందించేలా అన్ని పార్టీల నాయకులు సహకరించాలని కోరారు. పలు పార్టీల ప్రతినిధులు సత్తినేని శ్రీనివాస్, షేక్ సిరాజ్ హుస్సేన్ పాల్గొన్నారు.

అత్మవిశ్వాసం విజయ సాధనలో కీలకం

మానకొండూర్, ఫిబ్రవరి 10 : అత్మవిశ్వాసం విజయ సాధనలో కీలకమని ప్రముఖ రిహాబిలిటేషన్ సైకాలజిస్ట్ అట్ల శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ కరీంనగర్ జిల్లా ఆధ్వర్యంలో పదో తరగతి వసతి గృహ విద్యార్థినీ విద్యార్థులకు సోమవారం మానకొండూర్ మండల కేంద్రంలోని బీసీ సమీకృత బాలుర వసతి గృహంలో ప్రేరణ, శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన హాజరై టెన్త్ పరీక్షలకు సంసిద్ధమవుతున్న విద్యార్థులకు పలు సలహాలు సూచనలు చేశారు. పట్టుదల ఉంటే విద్యార్థులకు పది జీపీఏ సొంతమవుతుందన్నారు. పరీక్షలకు ప్లానింగ్ తప్పనిసరని, పరీక్షలు దీమాగా రాసినప్పుడే ఒత్తిడి దూరమవుతుందన్నారు. బీసీ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ అనిల్ ప్రకాశ్, విషయ నిపుణులుబీ రమేశ్, రావుల గంగారాంగౌడ్, వై భానుప్రకాశ్, హస్టల్ వెల్ఫేర్ అధికారి రాజ్‌మహ్మద్ పాల్గొన్నారు.

పెండింగ్ జీతాలు ఇవ్వకుంటే సమ్మె

విద్యానగర్, ఫిబ్రవరి 10 : కరీంనగర్ ప్రభుత్వ దవాఖానలో పనిచేస్తున్న సుమారు 250 మంది శానిటేషన్, పేషెంట్ కేర్, సెక్యూరిటీ గార్డ్స్, కార్మికుల మూడు నెలల పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని సూపరింటెండెంట్ వీరారెడ్డికి ప్రభుత్వ హాస్పటల్ వర్కర్స్, ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో కార్మికులు సమ్మె నోటీసు ఇచ్చారు. ఈ సందర్భంగా యూనియన్ గౌరవాధ్యక్షుడు బండారి శేఖర్ మాట్లాడుతూ, పెండింగ్‌లో ఉన్న జీతాలు ఇవ్వాలని అనేకసార్లు అధికారులకు, కాంట్రాక్టర్‌కు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని విమర్శించారు. హైదరాబాద్‌లోని డీఎంఈకి కూడా ఫిర్యాదు చేసినా ఇప్పటివరకు పెండింగ్ జీతాలు ఇవ్వలేదని తెలిపారు. తప్పనిసరి పరిస్థితులలో సమ్మె నోటీస్ ఇవ్వాల్సి వచ్చిందని చెప్పారు. ఈనెల 24 లోగా చర్చలకు పిలువాలని కోరారు. చర్చలు జరిపి పెండింగ్ జీతాలు విడుదల చేయకుంటే తప్పనిసరి పరిస్థితుల్లో సమ్మెలోకి వెళ్తామన్నారు. దానికి పూర్తి బాధ్యత కరీంనగర్ ప్రభుత్వ హాస్పిటల్ సూపరింటెండెంట్, ఏజిల్ సంస్థ యాజమాన్యం వహించాలన్నారు. ఈ కార్యక్రమంలోయూనియన్ అధ్యక్షుడు పీ అరుణ్, కార్యదర్శి కళావతి, నాయకులు రాజు, నరేశ్, తదితరులు ఉన్నారు.

సమ్మె నోటీసు ఇస్తున్న శానిటేషన్, పేషెంట్ కేర్, సెక్యూరిటీ గార్డ్స్, కార్మికులు

సెలవు దినాల్లో కూడా యూరియా ఇవ్వాలి

జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి

కరీంనగర్, ఫిబ్రవరి 10 (నమస్తే తెలంగాణ) : సెలవు దినాల్లో కూడా రైతులకు యూరియా అందుబాటులో ఉంచాలని జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి డీలర్లను ఆదేశించారు. సోమవారం స్థానిక జిల్లా వ్యవసాయ కార్యాలయంలో కరీంనగర్ డివిజన్ పరిధిలోని డీసీఎంఎస్, ఆగ్రోస్, పీఏసీఎస్ సెంటర్ల డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మట్లాడుతూ జిల్లాలో యూరియా నిల్వలు సరిపడ ఉన్నాయని, ప్రతి సెంటర్‌లో ముందస్తుగా అందుబాటులో ఉంచాలని డీలర్లను ఆదేశించారు. సెలవు దినాల్లో కూడా రైతులకు అందుబాటులో ఉండి అవసరమైన వారికి యూరియా అందించాలని సూచించారు. ఈ పాస్ మిషన్ల ద్వారా మాత్రమే యూరియా అమ్మకాలను నిర్వహించాలని, నిల్వలను ఎప్పటికప్పుడు సరిచూసుకోవాలన్నారు. అవసరమైన మేరకు మార్క్‌ఫెడ్‌కు డబ్బులు చెల్లించి సంబంధిత వ్యవసాయ అధికారి ద్వారా సకాలంలో ఉండెంట్ ఇవ్వాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకుడు రణధీర్ రెడ్డి, వ్యవసాయ అధికారులు ఎం కృష్ణ, బీ సత్యం, హరిత పాల్గొన్నారు.

డీలర్ల మాట్లాడుతున్న డీఏవో

ఉద్యోగులు జవాబుదారితనంతో పని చేయాలి

కార్పొరేషన్, ఫిబ్రవరి 10 : నగరపాలక సంస్థలోని ఎస్టాబ్లిష్‌మెంట్ విభాగంలోని సిబ్బంది జవాబుదారితనంతో పని చేయాలని నగర డిప్యూటీ కమిషనర్ స్వరూపరాణి అన్నారు. సోమవారం తన ఛాంబర్‌లో సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఎస్టాబ్లిష్ మెంట్ విభాగం చాలా ముఖ్యమైదని ఉద్యోగ, సిబ్బంది పారదర్శకంగా పని చేయాలన్నారు. నగరపాలక సంస్థలో పని చేస్తున్న ప్రతి ఉద్యోగి బయోమెట్రిక్ పద్ధతిలో హాజరుశాతం ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఉద్యోగుల పీఆర్‌సీకి సంబంధించి ప్రభుత్వానికి లెటర్ జారీ చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఎస్టాబ్లిష్ మెంట్ విభాగం ఉద్యోగ సిబ్బంది పాల్గొన్నారు.

42 శాతం వాటా అమలయ్యాకే ఎన్నికలకు వెళ్లాలి

శంకరపట్నం, పిబ్రవరి 10 : కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు ఇచ్చిన 42 శాతం వాటా అమలయ్యాకే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని బీసీ ఆజాదీ ఫెడరేషన్ అధ్యక్షుడు జక్కని సంజయ్ కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం బీసీ ఆజాదీ ఫెడరేషన్ నాయకులు సీఎం రేవంత్‌రెడ్డి మనుసు మార్చాలని కోరుతూ కొత్తగట్టు శ్రీమత్స్యగిరీంద్ర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా సంజయ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ మోసాలను నిరసిస్తూ త్వరలో 'పల్లెబాట' నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఆయన వెంట ఫెడరేషన్ జిల్లా కరీంనగర్, వరంగల్ జిల్లాల అధ్యక్షులు చిలకమర్రి శ్రీనివాస్, లక్ష్మణరావు, బాధ్యులు మనోహర్, మల్లేశ్, కొమురయ్య ఉన్నారు.

మనోవికాస పాఠశాలకు బస్సు అందజేత

విద్యానగర్, పిబ్రవరి 10 : జీవిత బీమా సంస్థ ఎల్ఐసీ తన సామాజిక బాధ్యతలో భాగంగా గోల్డెన్ జూబ్లీ ఫౌండేషన్ పథకం కింద మనోవైకల్యం కలిగిన వ్యక్తుల శ్రేయస్సు కోసం ఏర్పడిన సంఘం ఆధ్వర్యంలో కరీంనగర్లో నడుస్తున్న మనోవికాస్ ప్రత్యేక పాఠశాలకు రూ. 24 లక్షల విలువ చేసే బస్సును స్థానిక డివిజనల్ కార్యాలయంలో దక్షిణ మధ్య జోనల్ మేనేజర్ పునీత్‌కుమార్ అందజేశారు. అనంతరం ఆధునికరించిన డివిజనల్ కార్యాలయాన్ని ప్రారంభించారు. కరీంనగర్ సీనియర్ డివిజనల్ మేనేజర్ ఎస్‌వీ ప్రసాదరావు మాట్లాడుతూ, ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న కార్యాలయ ఆధునీకరణను వేగంగా పూర్తిచేసి, ఉద్యోగులకు అందుబాటులోకి తెచ్చిన జోనల్ మేనేజర్ పునీత్‌కుమార్‌కు, చీఫ్ ఇంజినీర్ స్వామికి, కార్యాలయ ఇంజినీర్ శేషుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మార్కెటింగ్ మేనేజర్ ఎంఆర్‌కే శ్రీనివాస్ సేల్స్ మేనేజర్ రాజేశ్ ఖన్నా క్లాస్ వన్ అధికారుల సంఘం నాయకులు రాజేందర్ శ్రీహర్ష, నాయకులు పాల్గొన్నారు.

పారమితలో 'నాస్టాల్జియా' వీడ్కోలు సంబురం

కమాన్‌చౌరస్తా, ఫిబ్రవరి 10 : జిల్లా కేంద్రంలోని పద్మానగర్ పారమిత హెరిటేజ్ స్కూల్ పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం నాస్టాల్జియా అట్టహాసంగా నిర్వహించారు. పారమిత విద్యా సంస్థల డైరెక్టర్ రశ్మిత జ్యోతి ప్రజ్వలన చేసి వీడ్కోలు కార్యక్రమాన్ని ప్రారంభించారు. భవిష్యత్తులో అనేక సవాళ్లను ఎదుర్కుంటూ సమాజంలో ప్రత్యేక స్థానం ఎలా ఏర్పరుచుకోవాలో సూచించారు. అనంతరం నృత్య ప్రదర్శనలు, జానపద, రాక్, శాస్త్రీయ ఆకట్టుకున్నాయి.

నృత్యం చేస్తున్న విద్యార్థునులు

వేసవిలో నిరంతర విద్యుత్ సరఫరా

ముకరంపుర, ఫిబ్రవరి 10 : విద్యుత్ డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో వేసవిలో నాణ్యమైన నిరంతర విద్యుత్ సరఫరాకు అన్ని ఏర్పాట్లు చేయాలని ఎన్పీడీసీఎల్ సీఎండీ వరుణ్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమ వారం కరీంనగర్‌లోని 132/33కేవీ వాటర్ వర్క్స్, 220/132/33కేవీ దుర్నేడు, 132/33 కేవీ వావిలాలపల్లె, 33/11కేవీ హౌసింగ్ బోర్డు సబ్ స్టేషన్లను సందర్శించి, సరఫరా తీరును అడిగి తెలుసుకున్నారు. విద్యుత్ లోడ్ క్రమంగా పెరుగుతున్న దృష్ట్యా సరఫరాకు అంతరాయం లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చూడాలని ట్రాన్స్ కో సీఈ విజయకుమార్ పాపారావును ఆదేశించారు.

మహిళా సంఘాలు భాగస్వామ్యం కావాలి

కార్పొరేషన్, పిబ్రవరి 10: కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన అమృత్ మిత్ర పథకాన్ని మహిళా సంఘాలు విజయవంతం చేయాలని నగర కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో సోమవారం మహిళా సంఘ సభ్యులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమె మాట్లాడారు. మహిళా సభ్యులు సంబంధిత రిజర్వాయర్ల పరిధిలో నీటి మౌలిక సదుపాయాల నిర్వాహణ చేపట్టనున్నారని తెలిపారు. అమృత్ మిత్ర ప్రాజెక్టు పనులను రేపటి నుంచి ప్రారంభం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ ఖాధర్, మెప్మా పీడీ వేణుమాదవ రెడ్డి, డీఎంసీ శ్రీవాణీ, టీఎంసీ అనిత, సీవోలు ఐదు సంఘాల సభ్యులు

రైతులు సద్వినియోగం చేసుకోవాలి

గన్నేరువరం,ఫిబ్రవరి10: మండలంలోని గుండ్లపల్లిలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో కస్టమ్ హైరింగ్ సెంటర్ (వ్యవసాయ పనిముట్లు అద్దెకు ఇచ్చే కేంద్రం)పై సోమవారం రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ కస్టమ్ హైరింగ్ సెంటర్లను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మండల వ్యవసాయ అధికారి కిరణ్మయి, సేవ స్ఫూర్తి ఫౌండేషన్ ప్రాజెక్ట్ మేనేజర్ రత్నాకర్, ఏఈవో కీర్తి కుమారి పాల్గొన్నారు.

క్రీడలతో క్రమశిక్షణ, శారీరక అభివృద్ధి

కొత్తపల్లి, ఫిబ్రవరి 10 : క్రీడలతో విద్యార్థుల్లో క్రమశిక్షణ, శారీరక అభివృద్ధి పెంపొందుతాయని జిల్లా యువజన క్రీడాశాఖ అధికారి వీ శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్టేడియంలో నిర్వహిస్తున్న స్వదేశీ మేళాలో భాగంగా సోమవారం జిల్లాస్థాయి పాఠశాలల విద్యార్థులకు ఖోఖో, కబడ్డీ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకొని మాట్లాడారు. సరస్వతీ శిశు మందిర్ ఫీట్ అధ్యక్షుడు కరుణాకర్‌రావు, స్వదేశీ మేళ కన్వీనర్ మాధవరావు, సభ్యులు లక్ష్మిరెడ్డి, మల్లారెడ్డి, నగేశ్ రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్లు సూర్యప్రకాశ్ పాల్గొన్నారు.

సులభతరంగా కొత్త సర్వీసుల మంజూరు

ముకరంపుర, ఫిబ్రవరి 10 : కొత్త విద్యుత్ సర్వీసుల మంజూరు మరింత సులభతరం చేసినట్లు కరీంనగర్ సర్కిల్ ఎస్ఈ మేక రమేశ్ బాబు పేర్కొన్నారు. వినియోగదారులకు ఉత్తమమైన సేవలు అందించడంలో భాగంగా కొత్త విద్యుత్ సర్వీసులు మంజూరు మరింత సులభతరం చేశామని కరీంనగర్ సర్కిల్ ఎస్ఈ మేక రమేశ్ బాబు తెలిపారు. దరఖాస్తును ఏదైనా కారణం చేత తిరస్కరించకుండా వినియోగదారుడు స్పందించేలా అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. దరఖాస్తు దారు తన అప్లికేషన్ నంబర్‌తో, టీజీ ఎన్పీడీసీఎల్ వెబ్ సైట్, లేదా టీజీ ఎన్పీడీసీఎల్ మొబైల్ యాప్ ద్వారా వివిధ దశల్లో అప్లికేషన్ స్థితిని తెలుసుకోవడానికి ట్రాకింగ్ సిస్టమ్‌ను రూపొందించినట్లు వివరించారు. మరింత సమాచారం కోసం 1912కు ఫోన్ చేసి నివృత్తి చేసుకోవచ్చని వివరించారు.

ఆస్తి పన్నుల వసూళ్లను వంద శాతం పూర్తి చేయాలి

కార్పొరేషన్, ఫిబ్రవరి 10 : నగరంలో ఆస్తి పన్నులను వందశాతం వసూళ్లు చేయాలని, ఇచ్చిన లక్ష్యం మేరకు పూర్తి చేయాలని నగర కమిషనర్ చాహత్ భజ్‌పాయ్ వార్డు ఆఫీసర్లను ఆదేశించారు. సోమవారం నగరంలోని పలు డివిజన్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, నగరపాలక సంస్థ ఆస్తి పన్నుల టార్గెట్‌ను పూర్తి చేసేలా వార్డు ఆఫీసర్లు పన్నులు వసూలు చేయాలన్నారు. ప్రజలు ఆస్తి పన్నులను వార్డు ఆఫీసర్లకు చెల్లించి, అభివృద్ధికి సహకరించాలని తెలిపారు.

విజయవంతంగా స్వదేశీ మేళా 5కే రన్

విద్యానగర్, పిబ్రవరి 10 : పట్టణంలోని అంబేద్కర్ స్టేడియంలో ఈ నెల 11 నుంచి 16 వరకు నిర్వహించనున్న స్వదేశీ మేళా ప్రోగ్రాం విజయ వంతం చేయాలని, పర్యావరణ పరిరక్షణ కోసం సోమవారం పట్టణంలో నిర్వహించిన 5కే రన్ దిగ్విజయంగా కొనసాగింది. ఈ ర్యాలీ ఎస్ఆర్ఆర్ కాలేజ్, కోర్టు సర్కిల్, ఐబీ రస్తా, గీతా భవన్, ప్రతి మ మల్టీప్లెక్స్, కలెక్టరేట్ నుంచి అంబేద్కర్ స్టేడి యం వరకు కొనసాగింది. సుమారుగా 1400 మంది ఈ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా హాజరైన పీటీసీ ప్రిన్సిపాల్, సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ శ్రీనివాస్ సుంకరి మాట్లాడుతూ, స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించడానికి చేపట్టిన మహత్తర కార్యక్రమం స్వదేశీ మేళాను సక్సెస్ చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. సీనియర్ వైద్యులు, ఐఎంఎ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ పీ కిషన్‌జీ, స్వదేశీ మేళా బా ధ్యుడు చెలిమెడ రాజేశ్వరరావు, స్వదేశీ జాగరణ మంచ్ రాష్ట్ర కన్వీనర్ సీఏ ముక్క హరీశ్ బాబు, మాధవ రావు, కళ్లెం వాసుదేవ రెడ్డి, ఊట్కూరి రాధాకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపిక

కొత్తపల్లి, ఫిబ్రవరి 10 : మహారాష్ట్రలోని ఔరంగబాద్‌లో ఈ నెల 13 నుంచి 16 వరకు జరిగే అండర్–14 జాతీయస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు మానకొండూర్ మండలంలోని వెల్ది జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో చదువుతున్న పీ లాస్య ఎంపికయ్యారని పీడీ ఎండీ యూనిస్‌పాషా పేర్కొన్నారు. ఇటీవల మెదక్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో పాల్గొన్న లాస్య ప్రతిభ చూపి, జాతీయ పోటీలకు ఎంపికయ్యారన్నారు. విద్యార్థినిని డీఈవో జనార్దన్‌రావు, హెచ్ఎం పీ శ్రీనివాస్, ఉపాధ్యాయులు అభినందించారు.

విద్యార్థులు సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలి

చొప్పదండి , పిబ్రవరి10 : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సౌకర్యార్థం స్వచ్ఛంద సంస్థలు కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ఉత్తమ ఫలితాలు సాధించాలని కరీంనగర్ లయన్స్‌క్లబ్ ఎస్‌వీడీజీ మోరభద్రేశం సూచించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆర్నకొండ ఆవరణలో దీక్షితుల శ్రీనివాస్ ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారి ఆధ్వర్యంలో ఏర్పాటైన సమావేశంలో లయన్స్ క్లబ్ చొప్పదండి మండల సభ్యుడు హిమవాణి పెస్టిసైడ్స్ ట్రేడింగ్ కంపెనీ యజమాని పాత శ్రీనివాస్ పుట్టినరోజు సందర్భంగా పాఠశాల విద్యార్థులకు అవసరాల కోసం పాఠశాలకు రూ. 25 వేల నీరును శుద్ధి చేసే నీటి శుద్ధి యంత్రాన్ని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అందజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కరీంనగర్ లయన్స్ క్లబ్ ఎస్‌వీడీ జీఎం బద్రేశం హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ మండలాధ్యక్షుడు మల్లేశం, లయన్స్ క్లబ్ ఎడ్యుకేషన్ సెక్రటరీ కే జితేందర్, లయన్స్ క్లబ్ ట్రెజరర్ సత్యనారాయణ, ప్రోగ్రాం చైర్మన్ టీ శ్రీనివాస్, క్యాబినెట్ సభ్యులు కే ఆనందం, వీ కృష్ణ హరి, లయన్స్ క్లబ్ సభ్యులు, ఉపాధ్యాయులు లక్ష్మణ్‌కుమార్, రాజమౌళి, గంగాధర్, హరిత, వెంకటేశ్వర్ రావు, శ్రీకాంత్, ప్రార్థన, అనిత, చంద్రశేఖర్, కొండల్ రెడ్డి పాల్గొన్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వరంగ సంస్థ)
అస్సెట్ రికవరీ శాఖ
#249/3RT, 1వ అంతస్తు, S.R. నగర్ మెయిన్ రోడ్, హైదరాబాద్-500038

ఇ-వేలం అమ్మకం ప్రకటన
(సెక్యూరిటీ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్,2002లోని రూల్ 8(6)కు నిబంధన చూడండి)
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)కు నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.
దిగువ తెలిపిన రుణగ్రహీత(లు) మరియు గ్యారంటార్(లు) నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు దిగువ తెలిపిన బకాయిలను రాబట్టుకొనుటకు సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/చార్జ్ చేసిన, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (సెక్యూర్డ్ క్రెడిటార్) అధీకృత అధికారిచే లాంఛనప్రాయ/భౌతిక స్వాధీనం చేసుకోబడిన దిగువ వివరించిన స్థిరాస్తి "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అదే" ప్రాతిపదికన దిగువ తెలిపిన తేదీన విక్రయించబడుతుందని ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు గ్యారంటార్(ల)కు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది. రిజర్వు ధర మరియు బయానా కూడా దిగువ తెలియజేయబడినవి.
రుణగ్రహీత(ల) పేరు మరియు చిరునామా: 1) మెసర్స్ క్రిష్ణ మధుర కాటన్ ట్రేడర్స్, ఇం.నెం.4-63/2, రేపాక, రేగొండ, జయశంకర్ భూపలపల్లి, వరంగల్-506348. 2) మేనేజింగ్ పార్టనర్: శ్రీ బుక్క రవి తండ్రి యాకయ్య, ఇం.నెం.16-1-144/2/1, జమ్మికుంట, కరీంనగర్ జిల్లా. 3) పార్టనర్: కుమారి బుక్క జ్యోతి తండ్రి కుమారస్వామి, ఇం.నెం.23-6-125/9/2, దుర్గాదేవీ కాలనీ, శ్యామ్‌పేట్,వరంగల్. 4) పార్టనర్: శ్రీ గజరామన్న తండ్రి చంద్రయ్య, ఇం.నెం.4-63/2, రేపాక, రేగొండ, జయశంకర్ భూపలపల్లి, వరంగల్-506348.
విక్రయించబడుతున్న స్థిర సెక్యూర్డ్ ఆస్తి నుండి రాబట్టుకోవలసిన సెక్యూర్డ్ రుణం: 31.12.2024 నాటికి రూ. 1,02,30,076.96 మరియు తదుపరి వడ్డీ, వ్యయాలు & ఖర్చులతో సహా.
విక్రయించబడుతున్న స్థిర సెక్యూర్డ్ ఆస్తుల వివరణ
శ్రీ బుక్క రవి తండ్రి బి.యాకయ్యకు చెందిన ఆస్తి, 170.83 చ.గజాలు విస్తీర్ణం, కరీంనగర్ జిల్లా, వార్డ్ నెం.16, జమ్మికుంట గ్రామం మరియు మండలం పద్ద గల ఇం.నెం.16-1-144/2/1 కలిగిన నివాస భూమి మరియు భవనం EM, సరిహద్దులు: ఉత్తరం: విక్రయదారు ఇం.నెం. 16-1-144/2/2, దక్షిణం: సాంబయ్య ఇం.నెం.16-1-144, తూర్పు: 18అ.రోడ్, పడమర: ఒర్సు కుమార్ ప్లాట్. .
రిజర్వు ధర: రూ.30,00,000/- బయానా: రూ.3,00,000/- పెంపుదల: రూ.30,000/-
ఇ-వేలం తేదీ మరియు సమయం: 28.02.2025న మ॥ 12.00 గ